# నాలుగు ఐక్యతలు

అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంధములో వధువును ఒక పొడవు వెడల్పుతో సమానమైన పట్టణముగా చూస్తున్నాడు.

Rev 21:16

ఆ పట్టణము చచ్చవుకమైనది, దాని పొడుగు దాని వెడల్పుతో సమానము. అతడు ఆ కొలకఱ్ఱతో పట్టణమును కొలువగా దాని కొలత యేడు వందల యేబది కోసులైనది; దాని పొడుగును ఎత్తును వెడల్పును సమముగా ఉన్నది.

పొడవు వెడల్పుల సమానత్వము ఐక్యతను చూపిస్తున్నది, అన్ని వైపులా సమానత్వము అనగా పొడవు వెడల్పులు సమానముగా వున్నవి.

1 . సంపూర్ణమైన మోషే ప్రత్యక్ష గుడారము దేవుని మహిమతో నింపబడినది

2 . సంపూర్ణమైన సొలొమోను మందిరము దేవుని మహిమతో నింపబడినది.

3 . సంఘము అంత్యదినములలో ఐక్యతచే సంపూర్ణమగును.

ఈ నాలుగు మూలలు సమాంతరమును నాలుగు ఐక్యతలుగా గమనిద్దాం.

1. హృదయమందు ఐక్యత
2. ఆత్మయందు ఐక్యత
3. విశ్వాస లేక సిద్ధాంతపరమైన ఐక్యత
4. సహోదరుల ఐక్యత

ఈ సమావేశములో మనము ఐక్యతను గూర్చి ధ్యానించనై యున్నాము.

- ఐక్యత ఎవ్వరు కూడా ఆపలేని ఒక గొప్ప శక్తి.
- అనైక్యత సాతాను యొక్క బలమైన పన్నాగములలో ఒకటి.
- ఐక్యత ఒక మంచి పనికే కాదు అది చెడ్డ పనికి కూడా ఒక శక్తిగా వున్నది.
- రాజులేని బలహీనమైన మిడతల బలము వాటి ఐక్యతలో వున్నది అవి పంక్తులు తీరి సాగిపోవుటలో వున్నది.

సామెతలు 30:27

మిడుతలకు రాజు లేడు అయినను అవన్నియు పంక్తులు తీరి సాగిపోవును.

- ✓ సంఘముకూడా అటువంటి ఐక్యతలోనికి వచ్చినపుడు సంఘమును ఎవరు విడగొట్టలేరు.

బైబిల్లో మొదటి ఐక్యతను పరిశీలిస్తే వారు చెడ్డ కార్యమును బట్టి ఒకటిగా చేరిరి.

Gen 11: 5 - 8

యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగి వచ్చెను.

6 అప్పుడు యెహోవాఇదిగో జనము ఒక్కటే; వారికందరికి భాష ఒక్కటే; వారు ఈ పని ఆరంభించి యున్నారు.  ఇక మీదట వారు చేయ దలచు ఏపని యైనను చేయకుండ వారికి ఆటంకమేమియు నుండదు 7 గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను.

8 ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమియందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆ పట్టణమును కట్టుట మానిరి.

✓ మనము సంఘము చేరవలసిన నిజమైన ఐక్యతను చుస్తే ఈ ఐక్యతను ఎవరు ఆపలేరు, దేవుని చిత్తమును నెరవేరుటకు ఒకటైన గుంపును ఎవరు విడగొట్టలేరు.

## ఆదిమ సంఘము ఇటువంటి ఐక్యతను కలిగివున్నది,

- వారిని ఎవరు ఆపలేని శక్తిని కలిగివున్నారు

- ఒకరిని ఒకరు సంరక్షించుకుంటున్నారు

- ప్రతి ఒక్కరి అవసరతలు తీర్చబడినవి

- వారిమధ్య ఉల్లాసము వున్నది

- సంఘము విస్తరించుచున్నది.

Acts 2:44 – 47

44 విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచు కొనిరి.

45 ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది

పంచిపెట్టిరి.

46 మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు

ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై

47 ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి.

మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను.

అందువలన అపవాది సంఘములో అనైక్యతను తెస్తాడు, సంఘములో అనైక్యత, కలహములు, వాదనలు ఉన్నంత వరకు పరిశుద్ధాత్ముడు అక్కడ నిలువలేడు.

- పరిశుద్ధాత్ముని పావురముతో పోల్చటం వాక్యంలో గమనించవచ్చు

  ✓ ఆదికాండము 8 వ అధ్యయములో నోవహు పావురమును బయటకు పంపగా అది రెండు మారులు తిరిగి వచ్చెను కారణం భూమిపైవున్న అల్ల కల్లోల స్థితి, అనగా పరిశుద్ధాత్ముడు అటువంటి అల్ల కల్లోల స్థితుల్లో నివసించలేడు.

  ✓ నోవహు పంపిన కాకి తిరిగి రాలేదు కాకి అపవిత్రాత్మకు సాదృశ్యము.

నిజమైన ఉజ్జీవమునకు సేవకుల అనైక్యతే కారణము, సేవకులు ఐక్యతలోనికి చేరితే సార్వత్రిక సంఘము రూపాంతరము చెందుతుంది.

యెషయా గ్రంధములో ఒక వాగ్దానము వున్నది, ఇది సేవకుల ఐక్యతకు సంబంధించినది.

Isaiah 52:8

ఆలకించుము నీ కావలివారు పలుకుచున్నారు కూడుకొని బిగ్గరగా పాడుచున్నారు యెహోవా సీయోనును మరల రప్పించగా వారు కన్నులార చూచుచున్నారు.

Isa 52:8 Thy watchmen shall lift up the voice; with the voice together shall they sing: for they shall see eye to eye, when the LORD shall bring again Zion.

- ✓ అనగా సేవకులు కలసి పలుకుచున్నారు
- ✓ కలసి బిగ్గరగా పడుచున్నారు
- ✓ వారు కళ్ళలో కళ్ళు పట్టి చూచుకొనుచున్నారు.

ఈ దినములలో సంఘము యొక్క స్థితిని చుస్తే ప్రతి ఒక్కరు తమ తమ నీతిని ప్రచురపరచుకుంటున్నారు.

- వారి సిద్ధాంతము
- వారి కమిటీ నిర్ణయాలు
- వారి పరంపర్యాచారములు

Isaiah 4:1

ఆ దినమున ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుని పట్టు  కొని మేము మా అన్నమే తిందుము మా వస్త్రములే కట్టుకొందుము,  నీ పేరుమాత్రము మాకు పెట్టి మా నింద తీసివేయు మని చెప్పుదురు.

- ✓ స్త్రీ సంఘమునకు సాదృశ్యము
- ✓ ఏడుగురు స్త్రీలు ఏడు సంఘములకు సాదృశ్యము

- ✓ వీరు మా అన్నమే తిందుము అనగా మా సిద్ధాంతమును మేము కలిగి ఉందుము
- ✓ మా వస్త్రములే కట్టుకొందుము అనగా మా నీతి వస్త్రమును మేము కట్టుకుందుము
- ✓ కానీ నీ పేరు అనగా క్రైస్తవులని పేరును మాత్రము కోరుచున్నారు.

## I . హృదయ మందు ఐక్యత - కీర్తనలు 86 : 11

యెహోవా, నేను నీ సత్యము ననుసరించి నడచు కొనునట్లు నీ మార్గమును నాకు బోధింపుము. నీ నామమునకు భయపడునట్లు నా హృదయమునకు ఏకదృష్టి కలుగజేయుము.

- ✓ హృదయమందు ఏకత్వము కలిగిన సంఘము మాత్రమే ప్రభువు కొరకు తనను తాను సిద్ధపరచుకొను చున్నది.
- ✓ విభజించ బడిన హృదయము కలిగివుండటం సాధ్యమా?

1. దేమా ఇహలోకమును స్నేహించి పౌలును విడిచెను

౽ Timothy 4:10

దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడిచి థెస్సలొనీకకు వెళ్లెను, క్రేస్కే గలతీయకును తీతు దల్మతియకును వెళ్లిరి;

౽. సృష్టికర్త పాదాల యొద్ద వాక్యమును విన్న యూదా వెండిని ప్రేమించెను.

3. సొలొమోను దేవుని జ్ఞానమును పొందుకొని బుద్ధిహీనునిగా ప్రవర్తించి విగ్రహారాధికుడయ్యెను.

4 . సంసోను దేవుని బలమును పొందుకొని హృదయమందు బలహీనునిగా జీవించెను.

## II . ఆత్మయందు ఐక్యత - ఎఫె 4:1 - 3

1 కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు,

౽ మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని,

3 ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.

ఆత్మయందు ఐక్యత గూర్చి ఒక విషయమును గమనిద్దాం.

- ✓ కరిస్మాటిక్ మూమెంట్ ప్రారంభ సమయంలో అనేక సంఘములు  పరిశుద్ధాత్మ బాప్తిస్మము అను అనుభవమును చూసారు, వీరిలో బాప్టిస్టు,మెథడిస్ట్, మేననిట్, ఆంగ్లికన్, లూతరన్ మరియు కాథలిక్ వీరందరూ ఆత్మ విషయములో ఐక్యతను కలిగివున్నను వారు సిద్ధాంత పరముగా వేరు వేరుగా వున్నారు.

- ✓ వీరందరూ సమావేశమై ఆత్మతో ఆరాధించుట, ప్రార్ధనలో ఏకత్వమును కలిగివున్నారు

- ✓ 12 గోత్రములు వారు వేరు వేరు దర్శనములు కలిగి వున్నను శత్రువును ఓడించు సమయమున వీరు కలిసి పోరాడుట వాక్యంలో చూడవచ్చును.

## III .  విశ్వాసవిషయములో ఐక్యత లేక సిద్ధాంత పరమైన ఐక్యత: -

ఎఫె 4:11 - 12

11 మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన

జ్ఞానవిషయములోను ఏకత్వముపొంది సంపూర్ణపురుషులమగువరకు,

12 అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు,

ఆయన ఈలాగు నియమించెను.

Amo 3:3a సమ్మతింపకుండ ఇద్దరు కూడి నడుతురా?ఎరదొరకక సింహము అడవిలో గర్జించునా?

## IV .  సహోదరుల ఐక్యత  - కీర్త 133:1

ఈ యొక్క ఐక్యత గురించి ధ్యానం చేద్దాం!

PS133:1 - 3

1 సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!

౨ అది తలమీద పోయబడి అహరోను గడ్డముమీదుగా కారి అతని అంగీల అంచువరకు

దిగజారిన పరిమళ  తైలమువలె నుండును

3 సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచు వలె నుండును. ఆశీర్వాదమును

శాశ్వత జీవమును అచ్చట  నుండవలెనని  యెహోవా  సెలవిచ్చి యున్నాడు.

- ✓ యెహోషువతో దేవుడు తమ ముందున్న ఏడూ రాజ్యములను హతము చేయమని ఆఙ్ఞపించెను.
- ✓ ఈ ఏడూ రాజ్యములు సామెతలు 6 లో వున్న దేవునికి హేయమైన ఏడూ శరీర కార్యములకు సాదృశ్యము.

## దేవునికి అసహ్యామైన ఏడు రాజ్యములు

Deu ౭:1 నీవు స్వాధీనపరచుకొనబోవు దేశములోనికి నీ దేవు డైన యెహోవా నిన్ను చేర్చి బహు

జనములను, అనగా సంఖ్యకును బలమునకును నిన్ను మించిన హిత్తీయులు గిర్గాషీయులు

అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులను ఏడు జనములను నీ

యెదుటనుండి వెళ్లగొట్టిన తరువాత

Deu ౭:౨ నీ దేవుడైన యెహోవా వారిని నీకప్ప గించునప్పుడు నీవు వారిని హతము చేయవలెను,

వారిని నిర్మూలము చేయవలెను. వారితో నిబంధన చేసికొనకూడదు, వారిని కరుణింప కూడదు

## దేవునికి హేయమైన ఏడూ శరీరకార్యములు సామెతలు 6 : 16 - 19

16 యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు ఏడును ఆయనకు హేయములు

17 అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును

18 దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును

19 లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును.

1. హిత్తీయులు - అహంకారదృష్టియు
2. గిర్గాషీయులు - కల్లలాడు నాలుకయు
3. అమోరీయులు - నిరపరాధులను చంపు చేతులును
4. కనానీయులు - దుర్యోచనలు యోచించు హృదయమును
5. పెరిజ్జీయులు - కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును
6. హివ్వీయులు - లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు
7. యెబూసీయులను - అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును.

## చివరి శత్రువు యెబూసీయులు

- ఈ వాక్యము ఐక్యతను గురించినది, ఐక్యత ఆపశక్యముకాని ఒక శక్తి, అనైక్యత సాతానుయొక్క శక్తి మరియు బలము.

- నోవహు పంపిన పావురము మూడు సార్లు వెనకకు తిరిగి రావటం ఒక పాఠాన్ని తెలియజేస్తుంది.

- పావురము పరిశుదాత్మకు సాదృశ్యము, ఎక్కడ సమరస్యము, సమాధానము ఉండదో అక్కడ పావురము నిలువలేదు.

- కాకి అపవిత్రాత్మకు సాదృశ్యము, నోవహు పంపిన కాకి తిరిగి రాలేదు.

- ప్రధాన యాజకుడైన ఆరోనుపై పొయ్యబడిన అభిషేక తైలము

- మన ప్రధాన యాజకుడైన క్రీస్తు శరీరమైన సంఘమును ముంచాలి.

- నిర్గమ కాండము 30 లో  అహరోను అభిషేక తైలములో వున్న సుగంధ ద్రవ్యములు ఎన్నో ఆత్మీయ విషయములను తెలియజేస్తున్నాయి.

## నిర్గమకాండము 30:22 — 25

22 మరియు యెహోవా మోషేతో ఇట్లనెనునీవు ముఖ్యమైన  సుగంధ  సంభారములలో
23 పరిశుద్ధస్థల సంబంధమైన తులముచొప్పున, అచ్చమైన గోపరసము ఐదువందల తులములును సుగంధముగల లవంగిపట్ట సగము, అనగా రెండువందల ఏబది తులముల యెత్తును
24 నిమ్మగడ్డి నూనె రెండువందల ఏబది తులముల యెత్తును, లవంగిపట్ట ఐదువందల తులములును ఒలీవ నూనె సంభారమును మూడు పళ్లను తీసికొని
25 వాటిని ప్రతిష్ఠాభిషేక తైలము, అనగా సుగంధద్రవ్యమేళకుని పనియైన పరిమళసంభార ముగా చేయవలెను. అది ప్రతిష్ఠాభిషేక తైలమగును.

Exo 30:30 మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింప వలెను.

| | | | |
|---|---|---|---|
| 1. | గోపరసము | - | సాత్వికము |
| ౨. | లవంగిపట్ట | - | వినయము లేక దీనత్వము |
| 3. | సుగంధముగల లవంగిపట్ట | - | మంచితనము |
| 4. | నిమ్మగడ్డి నూనె | - | దయాళుత్వము |
| 5. | ఒలీవ నూనె | - | సమాధానము |

వీటి తూకంలో మరియు ప్రధానమైన సుగంధ ద్రవ్యములైన గోపరసము 500, లవంగిపట్ట 500 లో కూడా గొప్ప ఆత్మీయ అర్థమును చూడవచ్చును.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | గోపరసము | (500 తులములు) | - | సాత్వికము |
| ౨. | లవంగిపట్ట | (500 తులములు) | - | వినయము లేక దీనత్వము |

## 1. గోపరసము - సాత్వికము

మన ప్రభువైన యేసు క్రీస్తు మత్తయి సువార్త 11 : 29

నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి;

అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును.

మన ప్రధాన యాజకుడు, సర్వ సృష్టికర్తలో సంపూర్ణమైన సాత్వికము దీనత్వమును చూడ వచ్చును.

### యెషయా 50 : 5 - 6

5 ప్రభువగు యెహోవా నా చెవికి విను బుద్ధి పుట్టింపగా నేను ఆయనమీద తిరుగుబాటు చేయలేదు

వినకుండ నేను తొలగిపోలేదు.

6 కొట్టువారికి నా వీపును అప్పగించితిని వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్ప గించితిని

ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు.

- ✓ సాత్వికులు ఎదురు చెప్పరు, క్రీస్తు సమస్తములో తండ్రి చిత్తము జరిగించేను, వధించువాని చేతిలో గొర్రె వాలే సమస్తములో లోబడెను.

౨. లవంగిపట్ట -  వినయమనస్కుడు లేక దీనమనసు గలవాడు.

ఎర్ర సముద్రమును రెండు పాయలుగా చేసిన దేవుడు అన్ని విషయములలో
ఎటువంటి స్థానమును ప్రాముఖ్యతను కోరుకోలేదు.

ఫిలి ౨ : 5 - 8

5 క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.

6 ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా
ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని

7 మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే
రిక్తునిగా చేసికొనెను.

8 మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము

పొందునంతగా, అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత

చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను.

## 3. సుగంధములు గల లవంగిపట్ట (మంచితనము)

మూడవ సుగంధ ద్రవ్యము సుగంధములు గల లవంగిపట్ట, మోషే దేవుని మహిమను చూడవలెనని ఇష్టపడగా, దేవుడు నిర్గమకాండము

Exo 33:18 అతడుదయచేసి నీ మహిమను నాకు చూపుమనగా

Exo 33:19 ఆయన నా మంచితనమంతయు నీ యెదుట కను పరచెదను; యెహోవా అను నామమును నీ యెదుట ప్రకటించెదను. నేను కరు ణించువాని కరుణించెదను, ఎవనియందు కనికరపడెదనో వానియందు కనికరపడెదననెను.

# మంచి సమరీయుడు క్రీస్తు :

- ✓ తన సమయమును కేటాయుంచెను
- ✓ తన ధనమును ఖర్చు చేసెను
- ✓ ప్రేమను  కరుణను చూపించెను.

## 4. నిమ్మగడ్డి నూనె - దయాళుత్వము

క్రీస్తు దయగల కాపరి, ఆయన తాకిడి దయ కరుణతో నిండి వున్నది.

Isa 40:11

గొఱ్ఱలకాపరివలె ఆయన తన మందను మేపును తన బాహువుతో గొఱ్ఱపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును  పాలిచ్చువాటిని ఆయన మెల్లగా నడిపించును.

2Co 10:1

మీ ఎదుట నున్నప్పుడు మీలో అణకువగలవాడనైనట్టియు, ఎదుట లేనప్పుడు మీయెడల ధైర్యము గలవాడనైనట్టియు, పౌలను నేనే యేసు క్రీస్తుయొక్క సాత్వికమును

మృదుత్వమునుబట్టి  మిమ్మును వేడుకొను చున్నాను.

సహోదరుల ఐక్యత అహరోను తలపై పోయబడిన అభిషేకతైలముతో పోల్చబడింది

కీర్తనలు 133 : 1 - 3

1 సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!

2 అది తలమీద పోయబడి అహరోను గడ్డముమీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన

పరిమళ  తైలమువలె నుండును

- ✓ దేవుడు మన తలపై  వున్న ఆతైలము అంగీ అంచువరకు దిగజారవలెనని కోరుకుంటున్నాడు.

3 సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచు వలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట  నుండవలెనని  యెహోవా  సెలవిచ్చి యున్నాడు.

సంఘము ఇటువంటి ఐక్యతలోనికి రావటము నిజమైన ఉజ్జీవముకు సూచన, క్రీస్తు మన ప్రధాన యాజకుడు ఈ అభిషేకము తన తలపై నుండి శరీరమైన మనపై కారగా అది సాత్వికము , దీనమనసు, మంచితనము మరియు దయాళుత్వములోనికి నడుపగా అది సత్యమైన ప్రేమలోకి నడిపి సాతానును ఓడించును. ఆమెన్